

# ఏకత్వంలో భిన్నత్వం

పాలపర్తి వేణుగోపాల్

జనరల్ హాస్పిటల్ వరండాలో కదులుతున్న స్ట్రెచర్ మీద కదలిక లేని మధుమూర్తి ఉన్నాడు.

ఒక డాక్టరు, ఒక నర్సు పక్కన నడుస్తున్నారు. అరుణ, శశిరేఖ వస్తున్నారు. అయిదేళ్ళ బాబు అనుసరిస్తున్నాడు.

అరుణ గుండెల్లో అగ్ని పర్వతాలు బద్దలవుతున్నాయి.

శశిముఖం బాధను సూచిస్తున్నది.

స్ట్రెచర్ ఆపరేషన్ థియేటర్‌లోకి వెళ్ళింది. డాక్టరు వెళ్ళాడు. తలుపులు నెమ్మదిగా మూసుకున్నాయి.

అరుణ బయటికి చూసింది. ఆమె కళ్ళ లోయలు చీకట్లు విరజిమ్ముతున్నాయి. గగనములాంటి ఆమె వదనంలో తొలి మిణుక్కు మిణుక్కు మంటున్నది. చలించే ఆమె పెదవులు అనుకల్పితముగా దైన్యానికి సోపానాలు వున్నట్లున్నాయి. హృదయాంతర దీప కళిక గువ్వ గువ్వ మంటున్నట్లు ఉన్నా సొంత గుండె ఎగిరెగిరి పడుతున్నది. బయట లాశాలాంటి మేఘము ఉరుకు తుంటే ఎగిరిపడే మూతల్లాగా తమ రెప్పలు అటుపడలాడాయి. ఆకాశపు వేపు తెరచి జాగరూకమై ఎదుస్తున్నట్లున్నది ప్రకృతి.

శశి లోపలి బాధను దమించుకున్నది. ఆమె ముఖం నిరంతమైన నిర్వేదాన్ని మాడుతున్నది. ఎండమావుల్లో అవిరామమమ్ము నిరంతర చంచలత్వం పొందుతున్నది. హాస్పిటల్ తెల్లటి తైలాలాంటి వెలుతురును ప్రసరిస్తున్నాయి.

అరుణ చూపు లోపలికి వచ్చింది. హాస్పిటల్ ప్రతి గంటలోనూ, ప్రతి వ్యక్తి మనుస్సులోనూ ప్రత్యేక మనుష్యుల ... ప్రశాంతత అంది లేదు. ఒక భయంకరమైన ప్రశాంతత. అ ...

స్వత్వం. అతీతం కేవలా అమృతం లాగివుంది.

శశిదృష్టి అరుణకి మరల్చింది. అహంకారంలా చీకటి అలుముకుంది. దూరంగా రోడ్డుమీద కార్ లైట్లు తెల్లని చిచ్చుల్లా అరవేసినట్లున్నాయి.

అరుణ ముఖం నిర్లిప్తంగా ఉంది.

శశికళ్ళు నిస్తేజంగా ఉన్నాయి.

అంతదాకా నర్సుతో కబుర్లు చెబుతున్న బాబు శశిదగ్గరకు వచ్చాడు. పిల్లవాణ్ని దగ్గరకి తీసుకోవాలనే బలీయమైన కోరికకు లోనవుతున్నది శశి. ఆ కాంక్ష ఆమె మనస్సులోని అంతర్వ్యాపారాలను వానమబ్బులా కప్పేస్తున్నది. ముఖంలో మాత్రం ముభావం వ్యక్తమవుతున్నది. నర్సు వెళ్ళిపోతుంటే ధ్వనిలో ఒక విరాగము, ఒక ఒయ్యారం మారుస్తూ క్రమంగా దూరమవుతున్న బూట్ల చప్పుడు వింటున్నది శశి.

బాబు అరుణ దగ్గరికి వెళ్ళాడు.

శశి చూసింది. ఆమె ముఖం చిన్నబోయింది. మనసు చిన్నబోయింది. బాబు మామూలుగా అరుణ దగ్గరికి వెళ్ళటానికి కారణం తనకు తెలుసు. అది మూరటానికి తనేమి చెయ్యాలో కూడా తెలుసు, కానీ, చెయ్యదు. తనకు తెలియని ఏదో శక్తి తనను అలా చెయ్యనివ్వదు.

అరుణ ఒక్క చిరునవ్వు చిలికింది. బాబుమీద ఒక్క అమృత బిందువు చిలికింది.

శశి చూసింది. ముఖం వాల్చింది.

కాళ్ళచుట్టూ చేతులు వేసి తన కళ్ళలోకి చూస్తున్న బాబుతలను నుదురు నుంచి ముద్దుగా దువ్వింది అరుణ.

ఆ చూపులో లాలన ఉంది. అన్నట్లో వాత్సల్యం ఉంది ఆ కటాక్ష వాత్సల్య వర్షవిర్భయం లాంటి వృష్టిని కురిపించింది. బాబు కళ్ళు మూతలు పడుతున్నాయి. అరుణ బాబును ఒళ్ళోకి తీసుకుంది.

శశి చూసింది.

శశి చూసినట్లు అరుణ చూడలేదు.

బాబు వీపుమీద ఆన్చిన అరుణ చేతివేళ్ళు వణుకుతుంటే చిచ్చు కొడుతున్నట్లున్నాయి.

'తను చేయవలసినది అరుణ చేసిం'దనే భావం శశి మనసులో ఒక మూల కలిగింది. నాలుగువైపులా చూసింది. ఎవరూ లేరు.

జనరల్ హాస్పిటల్ గడియారం సంగీత ధ్వనితో మూడు గంటలు కొట్టింది. అరుణ కాళ్ళ కదుపుకుంది. శశి పమిట చెవులచుట్టూ కప్పుకుంది.

'తన ఆరోగ్యం గురించి తగినంత శ్రద్ధ తను కనబరుస్తుంది. అది అరుణలో కనిపించదు. కార్యగా తన


మా ఖాతాదారులకు, అభిమానులకు సంక్రాంతి నూతన సంవత్సర శుభాకాంక్షలు



అందమైన, ఆకర్షణీయమైన, ఆధునికమైన రకరకాల దుస్తుల
హోల్ సేల్ వ్యాపారంలో మన్నికకు, మన్ననకు,
సిరాయితీకి మారుపేరు.

★

పెరుమాళ్ళ వెంకటసుబ్బారావు

హోల్ సేల్ క్లాత్ మర్చంటు

విజయవాడ-1

ఫోన్ : 7746

వస్త్రలత షాప్ నెం. 51

పొందిక కార్యతను నెరవేరుస్తున్నా" అనుకున్నది శశి.

అరుణ దృష్టిలో–ఆ శ్రద్ధ బాహ్యంగా చూపించ గలిగేది కాదు, మనస్సు అంతరాంతరాలనుండి ప్రకోపించవలసిన అమతూరి విశేషం.

శశి తల్లిదండ్రుల మిత్రుడు, అరుణకు భర్త ఎవరో కాదు; తనలో భాగమే తనే.

అరుణ అనుకుంటున్నది: 'తన బ్రతుకు చాలా విచిత్రమైనది. తాను ఏనాడూ ఆశలు పెంచుకోలేదు. అసలు ఆశను కల్పించుకోటానికే తన జీవితం అవకాశం ఇవ్వలేదు. బాల్యంలో తల్లి చనిపోతే భరించింది. పెళ్ళి కాగానే తండ్రి మరణిస్తే దుఃఖం కలుగుతుంది. పిల్లలు కలగని బాధ గుండెలో దాచుకుంది. భర్త అనురాగం తగ్గిపోతూ ఉంటే ఈ అవమానం కడుపులో పెట్టుకుంది ఇక....' ఊహం దంపం పళ్ళు విరగగొట్టుకుంది.

ప్రకృతి మంచుతెరతో పెనగులాడు తున్నది.

శశి ఆలోచిస్తున్నది: 'తన జీవితం చాలా విచిత్రమైనది. తాను ఎన్నో కలలు కంది. ప్రతి దశలోనూ గుండె లోని కాంక్షల నిప్పులు వాసన కోల్పో తూనే ఉంది. పుట్టిల్లు అన్నీ ఉంది. ఆశల గూడుగానే మిగిలిపోయింది. సాంసారిక జీవితంలో నా పవం ఊహం ప్రాయికి పాకలేక పోతున్నది. తన కోరికల గుర్రాల కదాపిక పరిస్థితుల కళ్ళాలు లయ తప్పిస్తున్నాయి. తన సొంత పిల్లాడి అలవాట్లను కూడా తాను మార్చలేదు. ప్రవర్తనం తీర్చలేదు. ఇక....' మనసు విరమించింది.

ప్రపంచాన్ని అర్థం చేసుకోలేని రచ [illegible] కలలోని పిరలాడింది చీకటి.

గోపి వెటవెట వంచి దబదబా వస్తూ కనిపించాడు.

"గోపీ." గొణిగింది అరుణ.

"గోపీ" అన్నది శశి

గోపి మధుమూర్తి స్నేహితుడు. మధు మూర్తికి గోపి అంటే ఎంత అభిమానమో, గోపికి మధుమూర్తి అంటే అంత గౌరవం. మధుమూర్తికి వాత్సల్యం; గోపికి భక్తి.

గోపి అరుణ దగ్గరికి వచ్చాడు.

"మాస్టరుగారికి ఆపరేషను చేస్తున్నారు" అరుణ హృదయం వణికింది.

అరుణ హృదయానికి హత్తుకున్న బాబును చూశాడు గోపి. గోపి కంట్లో నీటి చార కదిలింది. తలవంచుకున్నాడు.

గోపి శశి దగ్గరకు వెళ్ళాడు.

"దాదాపు రెండు గంటలు అయింది మొదలుపెట్టి." శశి అంది.

శశి ముఖం చూశాడు గోపి. గోపి కంట్లో ఎర్ర జీర మెదిలింది. దూరంగా వెళ్ళి నిలుచున్నాడు.

గోపి హృదయం మధుమూర్తి దగ్గరకు వెళ్ళుతున్నది. థియేటర్ పైపు చూశాడు తెల్లని బల్లజాకీద ఎర్రని అక్షరాలతో 'ఆపరేషన్ థియేటర్' అని వ్రాసివుంది. 'తెల్ల చదరంలాంటి స్వచ్ఛత కన్నా పల్లెదనంలాంటి పై మెరుగే మన్నన పొందుతుంది. కాకికమైన ఈ శుద్ధసత్యాన్ని ఆచరణలో అధిగమించ గలవాడే ప్రాజ్ఞుడు. ఈ ఒక్క విషయం లోనే మాస్టారుగారంటే నాకు అసం తృప్తి.'

గోపి మనశ్శ్రవణంలో ఆలోచనల దోమలు కర్కశంగా పాడుతున్నాయి. 'ఇద్దరివీ పూర్తిగా విభిన్న వ్యక్తిత్వాలు. ఒకరిది తరతరాల సంస్కృతి. రెండవ వారిది వ్యామోహం కలిగించే నాగరకత. ఒకరికి హృదయం ప్రముఖం; మరొక రికి మనసు ముఖ్యం. వీరిని చూస్తుంటే వ్యక్తిలో మానవత్వం పెద్ద దంహిత అనిపిస్తుంది. మాస్టరుగారు తన ఈ ఇద్దరు భార్యలకు వక్రిమమైన స్థానాలు ఇస్తేతే దనిపిస్తుంది.'

తెల్ల తలుపులు నిశ్శబ్దంగా తెరుచు కున్నాయి గోపి ఆత్రుతతో నడిచాడు.

లోపలినుంచి వచ్చిన డాక్టరు గోపితో మాట్లాడుతున్నాడు.

అరుణ చూస్తున్నది. శశి గమని స్తున్నది.

అరుణ కళ్ళతో వింటున్నది. శశి చెవులతో చూస్తున్నది.

డాక్టరు చాలా నెమ్మదిగా మాట్లాడు తున్నాడు డాక్టరు ముఖంలో లగ్న మైన గోపికళ్ళు అంతర్దశలోని దీప కళలా పెద్దవయ్యాయి

డాక్టరు నెమ్మదిగాడు. గోపి వెనుదిరి గాడు వణుకుతున్న అతిలిచేతులు అరు ణకు నమస్కరించి ముఖాన్ని కప్పు కున్నాయి.

అయిదుగంటల పైరన్ గుయ్యిమని మోగింది.

హృదయంలేని నంగనాచాలను పరి హాసిస్తున్నట్లు అరుచుకుంటూ నిగం రాలకు పాకాయి, దూరాన చెట్టుమీది పక్షులు. ★

సంక్రాంతికి 10 % రిబేటు కోఆప్టెక్స్

చేనేతవస్త్రముల అమ్మకంపై ది 3–1–69 నుండి 13-1–69 వరకు మా అన్ని విక్రయశాలల్లోను ఈ సంఘమునకు అనుబంధించబడిన అన్ని ప్రాథమిక చేనేత సహకారసంఘములలోను లభించును.

కావలసిన చేనేత వస్త్రములను

ఇప్పుడే కొని రూ 1 కి 10 పైసలు ఆదా చేయండి

ఆంధ్రచేనేతసహకారసంఘముల లిమిటెడ్ విజయవాడ-3